

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## డీఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సుజాత



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** నూతన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణిగా డాక్టర్ వి.సుజాత సోమవారం సాయంకాలం స్థానిక సంతపేటలోని వైద్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె అనంతపురం జిల్లా ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా 1997లో విధుల్లో చేరారు. 2012లో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది అనంతపురం జిల్లా ఆత్మకూరు రూరల్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వర్తిస్తూ ఇప్పుడు మరో పదోన్నతి పొంది శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డీఎంహెచ్ఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తొలి ప్రాధాన్యతనిస్తానన్నారు.అలాగే డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ స్టాఫ్స్ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పీహెచ్‌సీల్లో మందుల కొరత లేకుండా చూస్తామన్నారు. డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఫైళ్లు పెండింగ్ లేకుండా చూస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు డాక్టర్లు, సిబ్బంది, హంస అసోసియేషన్ నాయకులు కలిసి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చెక్కులను అందజేసిన రామనారాయణరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** ఆత్మకూరు నియోజకవర్గంలోని 9 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అందజేశారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 11 మంది బాధిత కుటుంబ లబ్దిదారులకు రూ.11.18 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. వివిధ రకాల వ్యాధులకు వద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. మీ కుటుంబానికి ఆసరాగా.. ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాధి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు.

## సీఎస్‌సీ సమావేశంలో వీపీఆర్ ఆర్



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడ, కానూరు రోడ్డులోని సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయంలో కూటమి, మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బోర్డు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైలో ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలియజేశారు. మంత్రి ఆ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పట్టాభి రామిరెడ్డి తెలిపారు.

## రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎం హెచ్ ఓ



**నెల్లూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త వైద్యం** డిఎం హెచ్ ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సుజాత సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రామనారాయణరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేశారు మంత్రి ఆనం ని డాక్టర్ సుజాత తో పాటు, అదనపు డిఎంహెచ్ ఓ ఖాదరవల్లి వైద్య శాఖ సిబ్బంది ఉన్నారు అనంతరం వైద్యారోగ్య శాఖ అధికారిణి సుజాత, ఆనం రామనారాయణ రెడ్డిలు వైద్య సేవలు గురించి పలు అంశాలపై చర్చించుకున్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎన్నారై



**వలేటివారిపాలెం డిశంబరు 23, ప్రభాతవార్త** స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సోమవారం బడేవారి పాలెంలోని ఆయన స్వగృహంలో ఎన్నారై మాదాల ఈశ్వరచంద్ర విద్యా సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎన్నికలో విజయదుందుబి మోగించినందుకు పుష్పగుచ్ఛం అంద చేశారు. అభినం దించారు. శుభాకాం క్షలు అందచేశారు. ప్రవా సాంధ్రుల విజ్ఞప్తిమేరకు ఆత్మీయ సత్కారం నిమిత్తం అమెరికాకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రిటైరడ్ ప్రధానోపాధ్యాయులు మాదాల మాల్యాద్రితో పాటు పలువురు ఉన్నారు.

## టిడ్కో లబ్ధిదారుల రుణాలు కూటమి ప్రభుత్వమే చెల్లించటం హర్షనీయం

**లబ్దిదారుల ఇళ్లల్లో ఆనందాలు నింపిన సిఎం చంద్రబాబు**
**వైకాపా హయాంలో టిడ్కో గృహాల నిర్వీర్యం**
**బ్యాంకు రుణాలు దారిమళ్లించిన మాజీ సిఎం జగన్**
**గత ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడ్కో ఛైర్మన్ వేములపాటి**




**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** ప్రస్తుతం రా ష్ట్రంలో టిడ్కో లబ్దిదారులు బ్యాంకులకు చెల్లించాల్సిన సుమారు 102 కోట్ల రూపాయల బకాయిలను తమ కూటమి ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించటం హర్షణీయమని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన స్థానికజనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వేములపాటి మాట్లాడుతు లబ్దిదారుల ఇళ్లల్లో ఆనందాన్ని నింపడానికి, లబ్దిదారులపై బారాన్ని మెపకూడదన్న సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో టిడ్కో కాలనీలను , గృహాలను నిర్వీర్యం చేశారన్నారు. నాశిరకంగా నిర్మాణాలు సాగించారని, ఆరోపించారు. లబ్దిదారుల పేరుతో బ్యాంకునుండి సేకరించిన నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు. తెలుగుదేశం హయాంలోనే పూర్తిఅయిన వేలాది ఇల్లను, జగన్ అధికారంలోకి వచ్చినా పంపిణీ చేయలేదని, కారణం తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దుశ్యంతో ఇలా చేశారన్నారు. నిధులు దారి మళ్లటంతో లబ్దిదారులపై బ్యాంకులు ఒత్తిడి తేవటం ప్రారంభించామన్నారు. ఇటువంటి సంకట స్థితినుండి ప్రజలను కాపాడేందుకు తమ కూటమి ప్రభుత్వం బ్యాంకు రుణాలు చెల్లించాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించి వాడుకలోకి తీసుకువస్తామన్నారు. రేషన్ షాపులను ఏర్పాటుచేస్తామన్నారు. లబ్దిదారుల్లో వివిధ చేతి వృత్తి దారులను గుర్తించి వారికి ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించనున్నామన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి మెదటి దశ ఇళ్లను పూర్తిచేసి లబ్దిదారులకు అందిచనున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నూనెమల్లిఖార్జున యాదవ్, దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, శ్రీరామ్, ప్రసాద్, శివకృష్ణ, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్ , వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాసపూజలు



**వింజమూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** వింజమూరులోని తిరుమలా నగర్‌లో వేంచేసియున్న కలియుగదైవం వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో ధనుర్మాసం సందర్భంగా లెక్కల ఈశ్వర్‌రెడ్డి వెంకటరత్నం దంపతులు మేళతాళాలతో , భాజా భజంత్రీలతో ఉదయాన్నే పూజాదికాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామివారికి పూజా సామాగ్రిని అందించారు. ఆలయ అర్చకులు తిరుమలాచార్యులు స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈకార్యక్రమంలో ఉభయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్**
**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 263 అర్జీలు**



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నా రు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 263 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 263 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 127, మున్సిపల్ శాఖకు సంబంధించి 21, సర్వేకు 12, పంచాయతీరాజ్‌శాఖకు 16, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు నాగరాజు కుమారి, గంగాభవాని, వేణుగోపాల్, సుశీల, డిటిసి చందర్, డిఇఒ బాలాజీ రావు, జలవనరుల శాఖ ఎస్‌ఈ దేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలి



**నెల్లూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త-విద్య** విద్యార్దులు చదువుతోపాటూ ఆటలు, పాటలు, పోటీ పరీక్షలు, నటన వంటి అనేక రంగాల్లో కూడా రాణించాలని రావూస్ విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో ఎస్టీ.జిఓటి కార్యక్రమాన్ని ఎస్టీ.స్టూడెంట్ ట్రైబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతు విద్యార్దుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి ఉపకరిస్తాయన్నారు. ఇటు వంటి నిర్వహించిన ఎస్టీ.జిఓటి నిర్వా హకులను ఆయన అభినందించారు. అనంతరం వి ద్యార్దులకు పాటలు పాడటం, గ్రూప్‌డాన్సింగ్, కామెడీ, మ్యాజిక్ షో, పెయింటింగ్, పజిల్స్ వంటి వాటిలో పోటీలు నిర్వహించగా ఎస్టీ.జిఓటి సిఈఓ చరణ్ లఖిన్ న్యాయనిరే ్నతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోని అన్నీ విద్యాసంస్థల నుండి విద్యార్దులు పాల్గొన్నారన్నారు. అలాగే తమ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన రావూస్ విద్యాసంస్థల చైర్మన్ వై.కోటేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శశాంక్ మిశ్రా, సుజిత్, ప్రసాద్, సాయి కుమార్, విద్యాసంస్థల సీఈఓ ఎన్.శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేలో 90 ఫిర్యాదులు



**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారుణం నుండి మొత్తం 90 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. స్వయాన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దర్గామిట్ట పరిధికి చెందిన వ్యక్తికి, అనామకులు ఫోన్ చేసి, హెచ్‌డిఎఫ్‌సి ట్రేడింగ్ యాప్ ద్వారా కోట్లలో డబ్బు సంపాదించవచ్చని, సెబి ద్వారా అనుమతి ఉందని నమ్మించి, 33 లక్షలు నగదు వేయించుకొని మోసం చేసి, వేధిస్తున్నాడని, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు. దుత్తలూరు మండల పరిధికి చెందిన ఓ గ్రామస్థులు, వారి ఊరిలోని నల్లబోతుల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఊరిలో వారి ఆస్థులు ఒకరి పేరు మీద ఉన్నవి మరొకరి పేరు మీదకి మార్చడం, గ్రామస్తుల పట్ల దౌర్జన్యాలకు పాల్పడుతూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్ ) సిహెచ్.సౌజన్య , యస్.బి. డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, డిటిసి, డిఎస్పి గిరిధర్ రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కలెక్టరేట్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు

**జిల్లా కలెక్టర్ ఆనంద్ హాజరైన పీఠాధిపతి మోస్ట్ రెవ.ఎం.డి.ప్రకాశం, మేయర్ స్రవంతి**
**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వక్తలు**





**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మానవ జీవితంలో ప్రతిఒక్కరూ ఐక్యత, ప్రేమ, దయతో నిజాయితీగా జీవించడమే క్రీస్తు బోధనల సారాంశమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు హైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ భారతదేశంలో క్రైస్తవ మతానికి సుమారు 2వేల సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర ఉందన్నారు. అన్ని మతాలు ఐక్యమత్యంగా పండగులను జరుపుకోవడం మనదేశ మతసామరస్యానికి ప్రతీక అన్నారు. తన సొంత రాష్ట్రం కేరళలో ప్రజలందరూ ఓనం, ఈద్, క్రిస్మస్ పండుగలను ఐక్యమత్యంగా జరుపుకుంటారన్న కలెక్టర్, కేరళ రాష్ట్రం త్రిశూర్‌లోని క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో తన ఇంటర్ విద్యాభ్యాసం కొనసాగిందన్నారు. ఆ సమయంలో క్రిస్మస్ వేడుకల్లో తాను పాలుపంచుకున్నానని, క్రిస్మస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం వుందన్నారు. జీవితంలో తప్పులు చేయకుండా ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. తాను జిల్లాలో వున్నంత కాలం కూడా ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ప్రత్యేకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**ఇతరులకు ఉపకారం చేస్తూ ఆనందాన్ని పంచాలి :** బిషప్ మోస్ట్ రెవ ఎం.డి. ప్రకాశం బిషప్ మోస్ట్ రెవ. ఎం.డి. ప్రకాశం మాట్లాడుతూ ఇతరులకు ఆనందాన్ని కలిగిస్తూ పరోపకారం చేయడం క్రీస్తుపై ఉన్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. క్రీస్తును విశ్వసించిన వారందరూ ఏ ఒక్కరికీ హాని చేయకుండా ఉన్నతంగా జీవించాలన్నారు. దేవుని సృష్టిలో శ్రేష్టమైన, ఉన్నతమైన వ్యక్తి మనిషి అని, ఇది మానవ జన్మ గొప్పతనం, ఔన్యత్యాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రేమ, దయ, క్షమాపణ, ఓర్పు, సహనం, నీతి, ధర్మం దేవుని లక్షణాలను వాటిని మానవుడు కలిగి ఉండాలనేది దేవుని సంకల్పంగా బిషప్ వివరించారు. మనిషిని మనిషిగా తయారు చేసేందుకు దేవుడు మానవ రూపంలో అవతరించారన్నారు. గొప్ప లక్షణాలతో దేవుడు మానవుడిని సృష్టిస్తే, కాలక్రమంగా మనిషి తన స్వభావాన్ని కోల్పోయాడని, తిరిగి మనిషి దేవుని లక్షణాలతో తన జీవితాన్ని ప్రారంభించేందుకు మనమంతా క్రీస్తు బోధనలను ఆచరించాలన్నారు. జిల్లా కలెక్టర్ పేరులోనే ఆనందం ఉందని, ఆ ఆనందాన్ని జిల్లా ప్రజలందరికీ పంచేందుకు ప్రభువు ఆశీస్సులు అందించాలని బిషప్ ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, ప్రభుత్వంపై యేసు ప్రభువు దీవెనలు వుండాలని, నిధులు, వనరులు సమకూరి రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ఆయన ప్రభువును ప్రార్థించారు.

**ఏ తప్పు చేసిన మన్నించగల గొప్ప దేవుడు జీసస్ : మేయర్ స్రవంతి** నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ ఏ తప్పు చేసినా మన్నించగల గొప్పదేవుడు జీసస్ అని, తమ కుటుంబానికి ఆ నమ్మకం ప్రగాఢంగా ఉందన్నారు. తన విద్యాభ్యాసం ఒకటి నుంచి 10వ తరగతి వరకు క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలో కొనసాగిందని, పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అనుభూతి ఎప్పటికీ మరచిపోలేనిదిగా ఆమె చెప్పారు. నగర ప్రజలందరికీ కూడా వారు చేసే అన్ని పనులు విజయవంతమయ్యేలా శక్తిని ప్రసాదించాలని ఆమె ప్రభువును ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. తొలుత క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించి కలెక్టర్, పాస్టర్లు ప్రీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రీస్తు జననం, ప్రాముఖ్యతపై ఆలపించిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. తదుపరి పలువురు పాస్టర్లు క్రీస్తు జనన విశేషాలను, క్రీస్తు బోధనలను తమ ప్రసంగాల్లో వివరించారు. కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్, బిషప్, పాస్టర్లను ఘనంగా సత్కరించారు. అనంతరం అతిథుల చేతులు మీదుగా పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, ఎం.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రఘు, వివిధ సంఘాల పాస్టర్లు దయాసాగర్, ఎలీషా కుమార్, సురేంద్ర బాబు, శోభన్ బాబు, క్రాంతి కుమార్, ప్రభు కుమార్, బర్నబాస్, పాల్‌కోటి, కెఎస్ రాజు, హానోక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడండి : డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పబ్లిక్ పార్కులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు, సచివాలయం కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విలేకరులతో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. విభాగాల వారీగా అప్కాస్ -2, ఇంజనీరింగ్-4, హౌసింగ్-6, హెచ్ సెక్షన్- 2, రెవెన్యూ -1, పబ్లిక్ హెల్త్ -2, టౌన్ ప్లానింగ్ -9, మొత్తం 26 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ లు రహంతూ జానీ, శేషగిరి రావు, సి.పి. హిమ బిందు, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మకాలు సాగాలి



**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ఎరువులు, పురుగుమందులు అమ్మే డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయాలు చేపట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం మండలంలోని డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు విక్రయించే ప్రతి డీలర్ షాపు ముందు నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా అందులో స్టాక్ వివరాలు, వాటి ధరలు తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రైతుకు ఎరువులు, పురుగుమందులు విక్రయించే సమయంలో రైతు వేలిముద్రను ఈ-పాస్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు పారదర్శకంగా నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ నెలాఖరులోగా యూరియా స్టాక్ అన్ని షాపులకు చేరుకుంటుందన్నారు. యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి కాంప్లెక్స్ ఎరువులను లింక్ పెట్టి అమ్మకాలు చేయరాదన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించి వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా సహకరించాలన్నారు. ఎక్కడైనా డీలర్లు విక్రయించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరల కన్నా ఎక్కువ అమ్మినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి షాపులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి ఇందిరావతి, డీలర్లు ఉన్నారు.

## రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రామిశెట్టి వెంకట సుబ్బారావు ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ లు పేర్కొన్నారు. మండలంలోని కొండ బిట్రగుంట ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, భోజనం ప్లేట్లు, పాఠశాలకు అవసరమైన మైక్ సెట్ ను వితరణగా అందజేశారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో పలు ప్రాథమిక పాఠశాలలోనూ విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించడంతోపాటు బాలికలకు కుట్టు శిక్షణ వంటి కార్యక్రమాలు కూడా ట్రస్ట్ ఛైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు కల్పించడం ప్రశంసనీయమన్నారు.దాతల సహాయముతో పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తన్న ప్రధానోపాధ్యాయుడు ఎం. ప్రసాదరావు ను అభినందించారు. ట్రస్ట్ ఛైర్మన్ రామిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ తన ఆదాయంలో కొంత భాగం విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నానని దానము ద్వారా తృప్తి చెందుతున్నానని, భవిష్యత్తులో మండలంలో అనేక మంచి కార్యక్రమాలు రూపొందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ మెతుకు రాజేశ్వరి, విద్యా కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ డి మధు, యు కౌసల్య సహోపాధ్యాయిని దేగా. విజిత మహాజన సైన్యం జాయింట్ సెక్రటరీ కె శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## హెల్త్ అసిస్టెంట్లకు పీహెచ్‌సీ వైద్యుల మద్దతు




**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడిన దిక్కుతోచని స్థితిలో ఉన్న వందల మంది ఆరోగ్య సహాయకులకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం తమ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య ఉద్యోగులందరూ దీనికి మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు కావాలి.. పీహెచ్‌సీలకు రావాలనే నినాదంతో ఈ ఆందోళన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వివేకానందరెడ్డికి నివాళులర్పించిన రామనారాయణరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని సంతపేటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే దివంగత నేత ఆనం వివేకానంద రెడ్డి 75వ జయంతి సందర్భంగా రామనారాయణరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రాజకీయాల్లో ఆనం వివేకానందరెడ్డిది చెరగని ముద్ర అని అన్నారు. నెల్లూరు ప్రజానీకంతో వివేకానందరెడ్డికి ఉన్న అనుబంధం వెలకట్టలేనిదని, ఆయన చివరి వరకు కూడా నెల్లూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. వివేకానందరెడ్డి తమ మధ్యలేని లోటు తమ కుటుంబానికి ఎప్పటికి తీరనిదని, తమ ఉన్నతికి కారణమైన అన్నను నిత్యం స్మరించుకుంటూ.. ఆయన చూపిన బాటలో పయనిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నామని మంత్రి తెలియజేశాడు.

## లేమెన్స్ ఇవాంజికల్ పెలోషిప్ ప్రార్దన మందిరంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని స్దానిక లేమెన్స్ ఇవాంజెలికల్ పెలోషిప్ ప్రార్దన మందిరంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి .స్దానిక సంఘ కాపరి పాస్టర్ బకీర్ జయరావు ఆద్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత ప్రార్దన మందిరాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం యువత క్రిస్మస్ పాటలతో అలరించారు. క్రిస్మస్ డ్రామా ప్రదర్శించి క్రీస్తు జననం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు.క్రిస్మస్ కేకు కట్ చేసి సంతోషాన్ని చాటిచెప్పారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పాస్టర్ మాసిలామణి క్రిస్మస్ దైవ సందేశాన్ని అందజేశారు. నశించిపోతున్న ఆత్మల కొరకు దేవుడు మానవ రూపిగా యేసుక్రీస్తుగా ఈ లోకానికి వచ్చారని తెలిపారు.యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చారని తెలిపారు. యేసు క్రీస్తు ప్రభువు పుట్టుక లోకానికి గొప్ప శుభవార్త అని అన్నారు.ఆయన ఒ చిత్రకారునిగా నిలిచారని తెలిపారు. ఆయనను విశ్వసించి సత్యమార్గంలో నడిస్తే పరలోక రాజ్యములోకి ప్రతి క్రైస్తవులు ప్రవేశిస్తారని తెలిపారు. అయితే పరిశుద్దత కలిగి ఉంటేనే పరలోక రాజ్యము దొరుకుతుందని అన్నారు.ప్రతి ఒక్కరి హృదయంలో నిజమైన క్రిస్మస్ రావాలంటే క్రీస్తు అందరికి హృదయాలలో జన్మించాలని చెప్పారు.ఈకార్యక్రమంలో క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## కండలేరులో 55.876 టీయంసీల నిటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),డిసెంబరు23ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 56.876 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 250 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1350 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 595 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 140 క్యూసెక్కుల చోప్పున మొత్తం 745 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ఆత్మకూరు బస్టాండులో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్దానిక ఆత్మకూరు బస్టాండ్‌ను ఆర్టీసీ జోనల్‌చైర్మన్ నన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు.బస్సుల సమయపాలన, కౌంటర్‌ల నిర్వహణ,సిబ్బంది పనితీరు, హోటల్స్, స్టాల్‌లలో నాణ్యతా ప్రమాణాలు, ఎమ్మార్పీ ధరల విక్రయాలు తది తర విషయాలను ఆయన ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆవరణ మెత్తం కలియ తిరుగుతూ అధికారులను పరుగులు పెట్టించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతు నగరం మధ్యలోని ఆత్మకూరు బస్టాండు నుండి సుమారు 200 కు పైగా బస్సులు జిల్లాలోని వివిధ మారుమూల ప్రాంతాలతోపాటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణాలు సాగిస్తుంటాయన్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యల అధికంగా ఉందని, అలాగే బస్టాండు ఆవరనలో శుబ్రతను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండుల్లోని స్టాల్స్‌లో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు సాగాలని, లేకుంటే చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు.ప్రయాణీకులతో సిబ్బంది మర్యాధపూర్వంగా నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సునీల్, బిజేపి నాయకులు ప్రవీణ్ కుమార్, ముని , చైతు బండారు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ట్రంకురోడ్డు, పురవీధుల్లో విచ్చలవిడిగా విహరిస్తున్న ఆవులు

### ఆర్డీఓకు ఫిర్యాదుచేసిన తోట వెంకటేశ్వర్లు



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ట్రంకురోడ్డుపై, పురవీధుల్లో విచ్చలవిడిగా ఆవులు విహరిస్తూ వాహన దారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారాయని టివియస్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ తోట వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డిలు ఫిర్యాదు చేశారు. సోమవారం ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందచేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు. కావలి ట్రంకురోడ్డు, పురవీధుల్లో ఆవులమందలు తిష్టవేసి అవాంతరాలు సృష్టిస్తుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆవులు కావలి ట్రంకురోడ్డు, పురవీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో రోడ్లపై ఉన్న ప్లాస్టిక్ కవర్లను తిని అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. తద్వారా అవి విడుదల చేసేటటువంటి పేడ దుర్వాసన కల్గిస్తుందన్నారు. ఆవులను బందులదొడ్డికి తరలించి పట్టణ ప్రజలకు, వాహనదారులకు ఉపశమనం కల్గించాలని కావలి ఆర్డీఓను కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలి



**ఇందుకూరుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మండలంలోని గమళ్ళపాలెం గ్రామానికి చెందిన తాండ్ర విష్ణు ప్రియ సిజేరియన్ ఆపరేషన్ ద్వారా తల్లిబిడ్డ క్షేమగా మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది.ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.సునీల్ కుమార్ అనస్థీషియా, డాక్టర్ గాయత్రీ గైనకాలజిస్టు, డాక్టర్ జయపాల్ రెడ్డి చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ పావని జనరల్ సర్జన్ టీమ్ ఆఫ్ డాక్టర్స్ అందరికి జగదేవిపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిషోర్‌కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ సీహెచ్‌సీలో స్పెషలిస్టు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారని, సాధారణ కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు, టూబెక్టమి ఆపరేషన్లు అన్నిరకాల సాధారణ సర్జరీలు చేయడం జరుగుతుందని , దీంతో పాటు గుండెపోటు సంబంధిత సమస్యలు ఇలాంటి వాటికి కూడా అత్యవసర పరిస్థితుల్లో 40 వేల రూపాయలు ఖరీదు చేసే ఇంజక్షన్స్ కూడా పేషెంట్లు, ఇవ్వడం జరుగుతుందని ఈ ఆరోగ్య అత్యవసర సేవలు మంచిగా ఇందుకూరుపేట మండలం పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లకుండా గర్భిణీ స్త్రీలు కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్స్ ఇక్కడే చేయించుకోవాలని, అనేక రకాల ల్యాబ్ సంబందిత టెస్టులు ఉచితంగా చేయడంతో పాటు,ఖరీదైన మెడికల్ ఇన్స్ట్రుమెంట్స్ అందుబాటులో ఉన్నందున ఈ సేవలను వినియోగి ంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు,హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు రాంప్రసాద్, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటరత్నం, సీహెచ్ఓ మౌనిక ,సచివాలయం హెల్త్ సెక్రటరీ విజయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వాలంటీర్ పావని తదితరులు పాల్గొన్నారు.

## 27న కరెంటుఛార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసన



**ఉదయగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన ఉదయగిరిలో 27న కరెంటు ఛార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేశారని తెలిపారు. ప్రజలను మోసం చేసి విద్యుత్ ఛార్జీలు పెంచిన కూటమి ప్రభుత్వంపై పోరుబాటకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటిరాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. కరెంటు ఛార్జీల బాదుడుపై ఈనెల 27న వైసీపీ పోరుబాట కార్యక్రమం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## చైతన్య కేంద్రం ఏర్పాటుకు రౌండ్ టేబుల్ సమావేశం

**ఉదయగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో సోమవారం మానవ విలువల చైతన్య ప్రచార కేంద్రాన్ని స్థాపించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాలకు సంబంధించినటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కేంద్రంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని పిలిచి వారి చేత ప్రజలకు మానవీయ విలువలకు సంబందించి అలాగే వివిద రంగాలకు సంబంధించినటువంటి జ్ఞానాన్ని విజ్ఞానాన్ని అందించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరిలోని బైసాస్ రోడ్డుకు సమీపంలో స్థలాన్ని పరిశీలించి అక్కడ మానవ విలువల చైతన్య ప్రచార కేంద్రాన్ని పెట్టాలని తీర్మానించారు. మానవ విలువల చైతన్య ప్రచార వేదిక మరియు వెలిగొండ ప్రాజెక్టు సాధన ఐక్యవేదిక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు కడప, ప్రకాశం, నెల్లూరు లకు చెందిన నేతలు పాల్గొన్నారు. ఉదయగిరిలో పాల్గొన్న రౌండ్ టేబుల్ సమావేశం కనిగిరి నుండి ముక్కు బాలకృష్ణారెడ్డి కడప జిల్లానుండి నారాయణరెడ్డి, సీఆర్వీ ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, నెల్లూరు జిల్లా నుండి శివశంకరయ్య ఫడ్స్ రమణయ్య అజయ్ ఘోష్, అశోక్ రెడ్డి, గౌతమ్ శాతకర్ణి, ఉదయగిరి జేవీవీ సీనియర్ నాయకులు దస్తగిరి అహ్మద్ వెంకట పాల్గొని ప్రకాశం నెల్లూరు జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ రాజకీయాలకు అతీతంగా వచ్చే వెలిగొండ ప్రాజెక్టుకు మద్దతునిచ్చే అలాగే మానవ విలువల వేదికకి నిర్మాణానికి సహకించే నిర్మాణం ప్రణాళిక నిధుల సమీకరణ తదితర అంశాలను చర్చించి జనవరి మొదటి వారంలో నెల్లూరులోనూ తర్వాత ఒంగోలులోనూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ తరుపున అఖిలపక్ష సదస్సు జరపాలని తర్వాత విజయవాడ విశాఖపట్నంలో అఖిల పక్ష సదస్సులు నిర్వహించాలని నిర్వహణ బాధ్యతలను సమన్వయం చేసుకోవడానికి వీలుగా కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సామాజిక కార్యకర్త ఆదినారాయణ పాల్గొన్నారు.

## వైసీపీ నేత భూ కుంభకోనం పై విచారణ జరిపించాలి



**వెంకటాచలం,డిసెంబర్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనికేపల్లి పంచాయతీ పరిధిలోని గత 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వ కాలంలో భారీ భూకుంభకోణం జరిగిందని దీని పై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ శ్రీనివాసులకు టీడీపీ నాయకులతో కలసి వినత పత్రం అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనికేపల్లి పంచాయతీలోని నాగులవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 3 లో చాకలి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిని వైసీపీ నేత,మరి కొందరితో కలిసి స్వాహా చేసారన్నారు.సర్వే నెంబర్ 3 లో 27.75 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా అందులో 20 ఎకరాలు ప్రభుత్వ భూమిలో ఆనాటి రెవెన్యూ అధికారులతో కలిసి కుమ్మక్కై నకిలీ పట్టాలు సృష్టించి విక్రయించారన్నారు.అప్పటి మా నాయకుడి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో కలిసి భూకుంభకోణం పై అనేక పోరాటాలు చేసామన్నారు.చాకలి చెరువు కింద ఉన్న 20 ఎకరాల భూమిని 20 కోట్లకు అమ్ముకున్నది వాస్తవం కాద అని ప్రశ్నించారు.నకిలీ పట్టాలు సృష్టించి విక్రయాలు చేసిన వాటి పై విజెలెన్స్ ఎంక్వైరీ వేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.7.75 ఎకరాలు వేసిన జగనన్న లేఅవుట్ లో అర్హులకు అన్యాయం జరిగిందని ఇళ్ల స్థలాల మాటున జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

## అందుబాటులో యూరియా, డీఏపీ



**ఇందుకూరుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో ది ఇందుకూరుపేట అగ్రికల్చర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సీఈఓ మహేష్ మాట్లాడుతూ యూరియా, డీఏపీ అందుబాటులో ఉన్నాయని రైతులు ఎటువంటి అపోహాలు పడవద్దని తమకు కావాల్సినటువంటి ఎరువులు మీ ఆధార్ కార్డు చూపించి మా యొక్క అన్ని బ్రాంచిలలో తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## వివేకానంద పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**కలువాయి డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వివేకానంద పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీదర్‌రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీదర్‌రెడ్డి మాట్లాడుతు శ్రీనివాసరామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. గణిత సూత్రాలు,గణిత సిద్ధాంతాలు,నంబర్ దీమర్స్ మొదలైన గణితసేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం శ్రీనివాస రామానుజన్ పేరున తపాల బిళ్ళను విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఆయన జయంతిని 2012 నుండి జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. రామానుంజం స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి శ్రీదర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సుధీర్, మౌనిక అంకమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్దాయి కరాటే పోటీల్లో రవీంధ్రబారతి విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య :** ఇటీవల నిర్వహించిన నాల్గవ జాతీయస్దాయి కరాటే,ఖుంఫ్యూ ఓపెన్ ఛాంపియన్ షిఫ్ పోటీల్లో నగరంలోని స్దానిక రవీంద్రబారతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్బంగా సోమవారం స్దానిక పాఠశాలలో పతకాలను సాధించిన విద్యార్ధులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్దల జోనల ఇన్‌చార్జ్ శ్రీహరి మాట్లాడుతు తమ విద్యార్ధులు నాయబ్ రసూల్, కుష్వంత్,పునీత్,గిరిధర్‌లు బంగారు పతకాలు సాధించటం జరిగిందన్నారు. అలాగే సంజయ్,గ్రెసన్,లెవిలు కాంస్య పతాలు సాధించి సత్తా చాటారన్నారు. తమ విద్యార్ధులు చదువుతోపాటూ క్రీడల్లో కూడా రాణించటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ నిరుపమ , అధ్యాపకులు , అద్యాపకేతర సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## తిరువల్లూరి కృష్ణమాచారి(టీకే) కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో గణేష్ నగర్‌లో టీడీపీ సీనియర్ నాయకుడు తిరువల్లూరి కృష్ణమాచారి ఇటీవల మరణించారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృష్ణమాచారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణమాచారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## గంగాభవాని తల్లి బండ్లు



**వింజమూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలోని శ్రీశ్రీగంగాభవాని అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అరుంధతీయవాడ, అశోక్‌నగర్ కాలనీవాసులు అమ్మవారికి రంగురంగుల చీరలతో బండిని అలంకరించారు. గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు మేళతాళాలతో , బాణాసంచా మోతలతో ,తప్పెట్ల మధ్య ఆలయం వద్దకు బండితో వచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. మహిళలు పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహిమాన్వితమైన అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుంబ సభ్యులకు కలగాలని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పరిష్కారమైన మద్యంషాపు సమస్య.



**వలేటివారిపాలెం డిశంబరు 23, ప్రభాతవార్త :** పోకూరు ఎస్సీ కాలనీలో వివాదస్పదమైన మద్యంషాపు సమస్య ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో పరిష్కారమైంది . నెలరోజులుగా నలుగుతున్న సమస్య వీగిపోయింది .కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఈ మద్యం షాపును కాలనీ నుంచి ఇతర ప్రాంతాలకు తరలిం చాలని ఎమ్మెల్యే నిర్వహకులకు సూచించారు.దీంతో ఇందుకు ప్రక్రియను త్వరలో పూర్తిచేస్తామని సీఐ వెంకటరావుతో పాటు తిరుమలరావులు ప్రభాతవార్తతో తెలిపారు.ఇందుకు కాలనీవాసులు ఎమ్మెల్యే తోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.వివరాల్లోకి వెళితే.పోకూరు ఎస్సీకాలనీలో ఇటీవల అధికారిక మద్యం షాపును ఏర్పాటుచేశారు.ఈ ఏర్పాటును కాలనీవాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. పోకూరు ఎంపీటీసీ భర్త నారాయణతోపాటు పలువురు ఆక్షేపించారు. ఇందువలన కాలనీవాసులుకు ఎదురు వుతున్న ఇబ్బందులను స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు అధికారులకు వివరించారు. సీఐటీయూ నేతలతోపాటు నిర్వహకులు తిరుమలరావుకు వివరించారు.దీనిపై వార్త దినపత్రిక జిల్లా ఎడిషన్‌లో ఈ నెల 19న 'ఎస్సీ కాలనీ ఎదుట మద్యం షాపును తొలగించండి' అను శీర్షికతో వార్తా కథనం పబ్లిష్ అయింది. మరో పత్రికలో సైతం వార్త పబ్లిష్ అయింది.నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాలనీలో మహిళలు సమావేశం అయ్యారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేత జీవీబి కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మహిళలు ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ విషయమై సోమవారం తిరుమలరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు షాపును ఇతర ప్రాంతాలకు తరలించమని సూచించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే సూచనల మేరకు త్వరలో ఇతర ప్రాంతానికి తరలించనున్నట్లు వివరించారు. సీఐ వెంకటరావు మాట్లాడుతూ ఇందుకు సంబందించిన తరలింపు ప్రక్రియను త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు. ఇంతటితో ఈ సమస్య పరిష్కారమైందని చెప్పారు.ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి ఎంపీటీసీ భర్త నారాయణతోపాటు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అబ్దుల్ అజీజ్‌ని సన్మానించిన అనురాధ

**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా షేక్ అబ్దుల్ అజీజ్‌ని సోమవారం నగరంలోని హరినాధపురంలో ఉన్న అబ్దుల్ అజీజ్ నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. ఆమెతోపాటు జిల్లా మహిళా నాయకులు కొమ్మూరు విజయలక్ష్మీ, సెల్వీలు ఉన్నారు. అబ్దుల్ అజీజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ స్థలాలు కాపాడండి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్



**పొదలకూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రహరి గోడ, వాటర్ ట్యాంక్ పగలకొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలల కాపాడాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత శనివారం జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ప్రహరి గోడ వాటర్ ట్యాంక్ పగలగొట్టడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ హెచ్ ఎంకు కంప్లైంట్ ఇచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణం. కనుక వెంటనే కలెక్టర్ డీఈవో స్పందించి స్కూల్ స్థలము ఆక్రమించుకోవాలని చూస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థుల సంఘాలను కలుపుకొని జిల్లావ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోరిరత్న,ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పూజలు నిర్వహించిన సినీ డైరక్టర్ ఆవుల కోదండరామిరెడ్డి



**ఇందుకూరుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో సినీ డైరక్టర్ ఆవుల కోదండరామిరెడ్డి తమ మేనల్లుడైన వేణుంబాక మహీధర్‌రెడ్డి నివాసం చేరుకుని గ్రామంలో పుణ్యక్షేత్రం అయిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంకి కుటుంబ సమేతంగా చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ వైభవ్, గంగపట్నం సీనియర్ నాయకులు ఫణీందర్‌నాయుడు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బేతనియాపేట సెంట్రల్ తెలుగు బాపిస్ట్ చర్చి వార్షికోత్సవం

**బిట్రగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ లోని బేతనియాపేట సెంట్రల్ తెలుగు బాపిస్ట్ చర్చి 43వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు వస్త్రాలు పంపిణిచేశారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిధి గా నెల్లూరు కు చెందిన టి. రత్నం, పాస్టర్ ఎఎన్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**సీతారామపురం డిసెంబర్ 23 ప్రభాతవార్త:** జాతీయ రైతు దినోత్సవం కిసాన్ దివాస్ వ్యవసాయ రంగంలో రైతులు గణనీయమైన పాత్రకు కృతజ్ఞతలు గౌరవాన్ని తెలియజేయడానికి ఒక రోజు డిసెంబర్ 23 న భారతదేశంలో జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకోవడం భారతదేశ 5 వప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ జన్మదినాన్ని సూచిస్తుంది. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమానికి ఆయన చేసిన కృషికి ప్రసిద్ధి చెందింది . ఆయన పుట్టినరోజు రైతులు మరియు సమాజంలో వారి కీలకపాత్రను జరుపుకునే రోజుగా ఎంచుకున్నారు. వేదగర్భ ఇంగ్లీషు మీడియం స్కూల్ పిల్లలకు రైతు గొప్పతనాన్ని తెలియజేస్తు వారి కష్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కల్పిస్తు పిల్లలను ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకొని వెళ్ళడం జరిగింది.ఈ ఫీల్డ్ ట్రిప్పులు విద్యార్థులు,రైతులు లేకపోతే దేశం లేదని వారి కష్టాన్ని గుర్తించి రైతులందరు సెల్యూట్ అందజేశారు. విద్యార్థులు రైతుల వేషదారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈకార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ పవన్‌కుమార్, ప్రిన్సిపల్ నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమిత్‌షా అంబేద్కర్‌ను దూషించడం తగునా...?

**– దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి**




**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** అమిత్‌షా అంబేద్కర్‌ను దూషించడం తగునా ...? అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి గ్రీవెన్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో హోమ్‌మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖలు చేసారని తెలిపారు. అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడటమే కాకుండా అంబేద్కర్‌ను దెయ్యంతో పోల్చి గందరగోళం చేసారని తెలిపారు. అంబేద్కర్‌ను అవమానం చేయడం వలన తన మనస్సులో ఉన్న మాటను బయటపెట్టారని తెలిపారు. ఉద్రేకమైన ప్రసంగాలు చేయడం దేశ నాయకులను అవమానించే విధంగా ఉండటం మంచి విధానం కాదని తెలిపారు. 145 కోట్ల మంది ప్రజలు భారతదేశంలో జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ పుణ్యమే అని అటువంటి మహానుభావుడిని ప్రపంచమంతా కొనియాడుతుంటే అమిత్‌షా దూషించడం ఎంత వరకు న్యాయం అన్నారు. ఆలా దూషించేవారిపై కఠిన చట్టాలతో శిక్షించాలని తెలిపారు. వారు ఎటువంటి పదవులు అదిరోహించినా వారిని పదవుల నుండి తొలగించాలని తెలిపారు. దేశ నాయకులను, స్వాతంత్ర్య సమరయోదులను దూషించేవారిపట్ల ప్రత్యేకచట్టం తీసుకొని రావాలని మన రాష్ట్రంలో ఒక్క పార్టీ కూడా ఖండిరచకపోవడం అన్యాయం అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షులు బాపట్ల సత్యవతమ్మ, దళిత నాయకులు దాసు, బిసి నాయకుడు అంకయ్య, గిరిజన నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి 'ఆనం'



**అనుమనసముద్రంపేట, డిసెంబర్23, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మీదేవమ్మకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును రాష్టీట దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందజేశారు. ఆరోగ్యం సరిగా లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న లక్ష్మీదేవమ్మ తమ గురించి టిడిపి నాయకుడు పులిమి సుధాకర్‌రెడ్డికి తెలియజేయడంతో ఆయన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పగా స్పందించిన ఆయన సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 1,20,583రూపాయలను మంజూరు చేయించి అందజేశారు. ఈమేరకు సోమవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతులమీదుగా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి విద్యార్థులకు కోవూరు సీఐ సూచన



**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం ఆయన ఇటీవల గణితం డే సందర్భంగా నిర్వహించిన మ్యాథ్స్ ఎక్స్‌పో 2024లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఉద్యోగం కోసం కాదని, క్రమశిక్షణ అంకితభావం ప్రతి ఒక్కరిలో తప్పనిసరిగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. గోగులపల్లి ఆశ్రమ చైర్మన్ రామచంద్రశరత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణలో చీమలను చూసి నేర్చుకోవాలన్నారు. వాటి క్రమ శిక్షణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బతకడం అనే నుంచి జీవించడం వరకు సాగాలన్నారు. కోవూరు మండల స్పోర్ట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల వలన కోవూరులో వంద మందికి పైగా క్రీడాకారులు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొంది ఉన్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చదువుతో పాటు క్రీడల పట్ల కూడా విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. గత 20 సంవత్సరాలుగా ఈ పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్, డైరెక్టర్ అనితలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రమశిక్షణగా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఒక మంచి పాఠశాలగా పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఇన్‌చార్జి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వేడుకలను ఇంత ఆకర్షణీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వేడుకల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ కిషోర్–అనిత దంపతులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు అనంతరం పాస్టర్ ప్రతాప్ క్రీస్తు సందేశాన్ని, క్రీస్తు పుట్టుకను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్, డైరెక్టర్ అనిత్, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, మండల స్పోర్ట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్, రామచంద్రశరతఉపాధ్యాయులు ఉన్నారు.

**గొల్లపాలెం ఆశ్రమ పాఠశాలకు కిషోర్ వితరణ**

అల్లూరు మండలం గొల్లపాలెంలోని ఆశ్రమ పాఠశాలకు పాఠశాలలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్–అనిత దంపతులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రశరత్‌కు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అనాథలను చేరదీసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఈ ఆశ్రమ నిర్వహణకు కిషోర్ దంపతులు పెద్ద మనస్సు చేసుకుని 50 వేలు అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు.

## గీతాంజలిలో ఉత్సాహంగా వ్యాసరచన పోటీలు




**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో లీగల్ అవేర్‌నెస్ వారోత్సవాల సందర్భంగా సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు, వ్యక్తులు, ఆలోచనలు, సృజనాత్మకత, నైపుణ్యాలను వ్రాత పూర్వక పదాల ద్వారా ప్రోత్స హించేందుకు వేదికలు కావాలన్నారు. ముఖ్యంగా విమర్శనాత్మక ఆలోచన, సమర్థవంతమైన సంభాషణను ప్రోత్సహించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడాతాయన్నారు. ఇందులో భాగంగా పలు అంశాల్లో డ్రగ్స్ అబ్యూస్, హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ కార్యనిర్వాహక సెల్ సభ్యుడు మారంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## గుర్రం మల్లికార్జున భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన తెలుగు దేశంపార్టీ కుటుంబసభ్యుడు గుర్రం మల్లికార్జున అకాలమరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆయన నివాసానికి సోమవారం వెళ్లారు. భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల ఉంచి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు.

## ఉదయగిరిలో సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే- తహశీల్దార్



**ఉదయగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నట్లు తహశీల్దార్ సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అర్జీలను సంబంధించిన అధికారు లకు అందజేసి సత్వర పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ భూమి చూపించండి, పూసల కుటుంభాలను ఆదుకొండి



**కలిగిరి(కొండాపురం), డిసెంబర్23, ప్రభాతవార్త;** 60సంవత్సరాలుగా గ్రామాన్ని కనిపెట్టుకొని జీవనం సాగిస్తున్నామని తమకు ప్రభుత్వం భూమి చూపించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కొండాపురం మండలంలోని పూసలకులానికి చెందిన పలువురు మండల రెవిన్యూ అధికారులను కలసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాయకష్టం చేసుకునే తమకు సెంటు భూమి లేదన్నారు. తాము మండలకేంద్రమైన కొండాపురంలో 50కుటుబాలవారం గత 60 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని బ్రతుకు జీవనంసాగిస్తున్నామన్నారు. ప్రతిరోజూగ్రామాలలో తిరిగి పూసలు, గాజులు, గొడుగులు, ప్లాస్టిక్ సామానులు అమ్ముకొని జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమకు ఎక్కడైనా కొంత ప్రభుత్వం భూమి చూపించినట్లైయితే తాముకూడా కొంత సంపాదించుకుంటామని తెలిపారు.

## ఎల్లంటి శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త :** కావలి పట్టణ పాతహరిజనవాడకు చెందిన తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యుడు ఎల్లంటి శ్రీనివాసులు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సోమవారం టిడిపి నేతలతో ఆయన నివాసానికి వెళ్లారు. శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగుమాటి వెంట టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, మాజీ మండలాధ్యక్షుడు నాయుడు రామ్‌ప్రసాద్, టిడిపినేత న్యాయవాది ఎల్లంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం



**ఉదయగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఈనెల 28న ఉదయం 10.30కు ఉదయగిరి మండల సర్వసభభ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు మూలే పద్మజ వినయ్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముందు అన్ని శాఖల అధికారులు సమీక్ష సమావేశంలో చదివి వినిపియ్యాలని అన్నారు. ఎక్కువ నీటి సమస్య పారిశుధ్య సమస్యలపై జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై మండల సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## డ్రాయింగ్ కాంపిటేషన్‌లో టౌన్‌ఫస్ట్‌లో నిలిచిన నలంద విద్యార్థులు



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త :** ఇస్కాన్ ఫౌండేషన్ నిర్వహించిన టౌన్‌లెవల్ కలరింగ్ కాంపిటేషన్‌లో కావలి పట్టణంలోని గొల్లమూడివారి వీధిలో ఉన్న నలంద ఒలంపియా డ్ విద్యార్థులు టౌన్‌ఫస్ట్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం నలంద ఒలంపియాడ్ పాఠశాల డైరక్టర్ యండి వశీం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని వి.ప్రవస్తి రెండవ బహుమతి, 10వ తరగతి చదువుతున్న సిహెచ్ స్నేహలత కన్సలేషన్ ప్రైజ్ రావడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు చిన్నతనంనుండే సృజనాత్మక నైపుణ్యాలను, ఊహాత్మక శక్తిని పెంపొందించేవాటిలో చిత్రలేఖన నైపుణ్యం ఎంతో ప్రాముఖ్యమైందని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. విద్యలోనే కాకుండా చిత్రలేఖనం పోటీల్లోకూడా తమ విద్యార్థులు పాల్గొని ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతరానికి ఆదర్శప్రాయుడు రామానుజన్ పలువురు వక్తలు




**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త :** యువతరానికి ఆదర్శప్రాయులు, గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ అని పలువురు వక్తలు కొనియాడారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరులో ప్రభుత్వ గిరిజన ఆశ్రమపాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ సుజాత పర్యవేక్షణలో రామానుజన్ 137వ జయంతి, జాతీయ గణితశాస్త్ర దినోత్సవలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బివి రత్నమ్మ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి ప్రసాదరావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.బాషా, ప్రసాదరావు, తదితరులు మాట్లాడారు. రామానుజన్ మేథస్సు ను, గొప్పతనాన్ని కొనియాడారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన 12 మంది విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రఘునాధరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**కలువాయి డిసెంబర్ 23ప్రభాతవార్త :** కలువాయిలోని అగ్రో విక్రయ కేంద్రాల నందు సోమవారం సాధరణ తనిఖీలలో భాగంగా ఎరువుల లైసెన్స్ నందు " ఓ" పారం ఇంక్లూడ్ కాకుండా అదే విధంగా స్టాక్ రిజిష్టర్లు నమోదు కానందున యూరియా 660, పోటాష్ 180 బస్తాలు సీజ్ చేయడం జరిగిందని ఏ.వో.వి ప్రతాప్ తెలిపారు. మండ లంలో ఎరువుల విక్రయాలలో యూరి యా కృత్రిమ కొరతను సృష్టించిన.అధిక ధరక లు అమ్మినా అలాగే సల్ఫర్, గుళికలు ఇతర కాంప్లెక్స్ ఎరువులతో లింకుపెట్టి అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ప్రతాప్ తెలిపారు.

## ఉపాధీ సిబ్బందిపై క్రిమినల్ కేసు నమోదు

**కలువాయి డిసెంబర్ 23 ప్రభాతవార్త :** కలువాయి మండలంలో ఉపాధీ సిబ్బంది ఆరుగురుపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు. గతంలో మండలంలో జరిగిన ఉపాధీహామి సిబ్బంది పనులో అవినీతి జరిగినట్లు సంబందిత అధికారులు విచారణలో తేల్చారు. ఈక్రమంలో వారిపైన కేసులు పెట్టాలని పై అధికారులు ఎంపిడిఒ డి.వి నరసింహరావుకు ఆదేశాలు అందించగా ఎంపిడివో శుక్రవారం కలువాయి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందులో చిన్న గోపవరం ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిరెడ్డి మహేంద్రరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ బాబూరాజేష్, సాంకేతిక సహాయకులు ఆర్.ప్రసన్న, ఎం.వి ప్రసాద్, ఎం. వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జె.శీనయ్యలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

## తత్కాల్ పధకంతో ఇంటర్ ఫీజుల చెల్లింపు



**నెల్లూరు, డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య :** 2024-25 విద్యాసంత్సరంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల కోసం ఇప్పటి వరకు పరీక్ష ఫీజులు చెల్లించని విద్యార్థుల సౌకర్యం కోసం బోర్డు ఉన్నతాధికారులు తత్కాల్ ఫధకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ పధకాన్ని వినియోగించుకుని రూ.3000 వేల అపరాధ రుసుముతో ఇంటర్ ప్రథమ, ద్వితీయ, ఒకేషనల్, ప్రయివేట్ అభ్యర్థులు పరీక్షా ఫీజులు చెల్లించవచ్చన్నారు. జిల్లాలోని అన్నీ కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు విద్యార్దులకు ఈ అంశాన్ని తెలియజేసి ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరు అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## గత పాలకుల నిర్లక్ష్యమే రాళ్లపాడు ప్రాజెక్టుకి ఈ దుస్థితి

**– రాళ్లపాడు జలాశయం మరమ్మత్తుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహారిస్తున్నాం**

**– ఎమ్మెల్యే ఇంటూరి**



**కందుకూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** రాళ్లపాడు జలాశయం మరమ్మత్తుల విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వపు తీవ్ర తప్పిదాల వల్లే రాళ్లపాడుకు ఈ దుస్థితి దాపురించిందని ఆయన దుయ్యబట్టారు. 2020–2021, 2022–23 లలో రాళ్లపాడు జలాశయం నిర్వహణకు సంబంధించి 67 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ నిధులు ఏమయ్యాయో లెక్క తేలాల్సి ఉందని అన్నారు. తన సొంత నిధులు రూ.5లక్షల రూపాయలు వెచ్చించి రాళ్లపాడు జలాశయానికి మరమ్మత్తులు చేయించామని ఆయన చెప్పారు. అనవసరంగా బట్టకాల్చి నెత్తినేసే వారిని చూస్తూ ఉపేక్షించబోమన్నారు. ఇరిగేషన్ శాఖమంత్రి నిమ్మల రామానాయుడు తనకు ప్రతి రోజు ఫోన్ చేసి రాళ్లపాడు అంశాన్ని అడిగి తెలుసుకుంటున్నారని ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు. మంత్రి ఆదేశానుసారమే జిల్లా కలెక్టర్, కందుకూరు సబ్ కలెక్టర్ రాళ్లపాడు జలాశయానికి విచ్చేసి రైతులతో మాట్లాడటం జరిగిందని ఆయన వివరించారు. తమ ప్రభుత్వం ఎప్పటికి రైతుల పాలిట చిత్తశుద్ధితోనే ఉంటుందని అన్నారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు తెగితే అతిగతి లేదని ఆయన గుర్తు చేశారు. కందుకూరులో మున్సిపల్ ఎలక్షన్స్ జరపకపోవడం వల్ల ఆర్థిక సంఘం నిధులు కోట్లాది రూపాయలు మున్సిపాలిటీకి రాకుండా నష్టపోవడం జరిగిందని ఇది మున్సిపల్ అభివృద్ధికి విఘాతం కలిగించే చర్య అని అన్నారు. అభివృద్ధి కమిటీ నెపంతో ఉదయం వైకాపా కార్యాలయాల్లో కేకులు కట్ చేసి, రాత్రి పూట అభివృద్ధి కమిటీ అంటే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు వహించినటువంటి ఇంజనీరింగ్ కంపెనీలు రాళ్లపాడు మరమ్మత్తుల విషయంలో పని చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. రాళ్లపాడు విషయాన్ని ప్రజలు, రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఆయన చెప్పారు. నేషనల్ హైవే 167 పనులు జరుగుతున్నాయని, 167 బి.చుట్టుగుంట, గుడ్లూరు రోడ్లకు అండర్ పాసులు లేవని, వీటి కోసం ఎంపీ వేమిరెడ్డిని కలిసి అండర్ పాస్ల నిర్మాణానికి చర్యలు తీసుకోమని లెటర్ కూడా తాను ఇచ్చానని ఎమ్మెల్యే చెప్పారు. కందుకూరు ప్రజలు తనమీద చంద్రబాబునాయుడు, లోకేష్‌పై పూర్తి స్థాయి నమ్మకంతోనే తనను రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ కింద కూడా భారీగా అవకతవకలు జరిగాయని, కోట్ల రూపాయలు అడ్డగోలుగా డ్రా చేశారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ జరిగిన అన్ని తప్పిదాలను, అవకతవకలను మీ ముందు త్వరలో ససాక్షంగా ఉంచుతానని ఆయనవిలేకర్లకు చెప్పారు. సీటీఆర్ఐ వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా డీఎఫ్ఓని నేషనల్ హైవే అధికారులను రిక్వెస్ట్ చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లు కొట్టి వేయడం జరిగిందని, దీనిపై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాశారని, ఇది సబబు కాదని, అక్కడ ఎన్నో ప్రాణాలు రోడ్డు ప్రమాద ఘటనల్లో మృత్యువాత పడ్డాయనేది గుర్తుంచుకోవాలని ఇంటూరి చెప్పారు. పరకొండ పాడులో టీడీపీ నుండి ఒకరు వైసీపీలో చేరినట్లు నిన్న ప్రచారం చేశారని అది ఏ మాత్రం వాస్తవం కాదని అతను టీడీపీలోనే ఉన్నాడని ఎమ్మెల్యే ఇంటూరి వివరించారు. తమ ప్రభుత్వంలో అన్ని శాఖల మంత్రులు తన పట్ల ప్రేమాభిమానాలు కలిగి , నేరుగా తను అడిగిన పనులు చేసి పెడుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నార్త్ బైపాస్ పనులకు, ఉద్యాన యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు త్వరలో చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబులు కేటాయిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తను నియోజకవర్గ ప్రజల కోసం 24 గంటలు కష్టపడి పని చేస్తున్నట్లు చెప్పారు. రాళ్లపాడు జలాశయ పరిధిలోని చివరి ఆయకట్టు రైతు వరకు నీరందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు మాల్యాద్రి, జీన్స్ రఫీ, జనిగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి..?




**కందుకూరు, డిసెంబర్ 23, ప్రభాత వార్త :** కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ, కందుకూరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని, అప్పటి ప్రతిపక్ష నాయులు అప్పటి ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద సోమవారం జరిగిన ధర్నా కార్యక్రమం జరిగింది. యావ జేఏసీ వ్యవస్థ అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని బహిరంగంగా ప్రకటన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట తప్పారని, అధికారంలోకి వచ్చి 200 రోజులు పూర్తయిన తర్వాత కూడా కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల నెరవేర్చకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. తక్షణం ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ కాలం గడిపే పనులు చేస్తే బలమైన ఐక్య ఉద్యమాన్ని చేస్తామని చెప్పి ఈ సందర్భంగా అన్నారు. సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంపైన రాజకీయ నాయకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ప్రకాశం జిల్లాలో 50 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత మరలా జిల్లా మార్చి నియోజకవర్గ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని అన్నారు. రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలో మొదలై నెల్లూరు జిల్లాకు మారి నందువల్ల స్థానిక ప్రజలైన కందుకూరు వాసులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరువు ప్రాంతంగా ప్రకటించిన ప్రకాశం జిల్లాకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కందుకూరు నియోజకవర్గానికి జిల్లా మార్పు చేసినందువలన ఏ విధంగా ఉపయోగపడకుండా పోయినాయని అన్నారు. మాజీ కౌన్సిలర్ రేణమాల అయ్యన్న మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపవద్దని స్థానిక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత బహుజన ఉద్యమ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయని ఫలితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రకాశం జిల్లాలోకి తప్పనిసరిగా మారుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ ప్రజల అహంకాంక్షను నెరవేర్చాలని లేనిచో అన్ని ప్రజా సంఘాలతోటి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజితను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు రైతు కూలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.సుభాను, దళిత నాయకులు సూర్యం, జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు కాపు సుబ్బారెడ్డి, నాయుడు ఏడుకొండలు, సవరం వెంకట్రావు, ఆల్సూరి కృష్ణారెడ్డి, నక్క రమేష్, ఎస్‌కే వలి, చిత్తా రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంగం గురుకుల పాఠశాలలో విద్యార్దులకు వైద్యపరీక్షలు



**సంగం డిసెంబర్ 23 ప్రభాతవార్త :** సంగం గురుకుల పాఠశాలలో జ్వరాలతో బాధపడుతున్న విద్యార్దులకు స్దానిక పిహెచ్‌సి లో వైద్యం అందించారు. జ్వరా లతో బాధపడుతున్న విద్యార్దులకు ఫ్రిన్సి ఫల్ సుమతి నేతృత్వంలో డాక్టర్ శ్రీనివా సులురెడ్డి వైద్యపరీక్షలు నిర్వహి ంచారు. గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్దులకు వైద్య పరీక్షలు అందించారు. విద్యార్దులకు ఎటువంటి విషజ్వరాలు లేవని సాధరణ జ్వరాలు మాత్రమే అని డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది కూడా ఉన్నారు.

## హెల్మెట్‌లపై సంగంలో పోలీసులు అవగాహన ర్యాలీ



**సంగం డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హెల్మట్ అవగాహన ర్యాలీని సంగం సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి గ్రామంలోని వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మట్ ధరించాలని వారు సూచించారు. హెల్మెట్ దరించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులకు పిల్లలకు మోటార్ బైకులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సంగంలో పెద్దఎత్తున మోటార్‌బైకులుపైన హెల్మెట్ పెట్టుకొని ర్యాలీ ని నిర్వహించారు.

## కొండబిట్రగుంటకు ప్రత్యేక బస్సు ఏర్పాటుపట్ల హర్షం



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త** కావలి బిలకూటక్షేత్రం కొండబిట్రగుంటకు ప్రతి శనివారం కావలి ఆర్టీసీ నుంచి ప్రత్యేకబస్సు ఏర్పాటుచేయడంపట్ల బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం హర్షంవ్యక్తంచేశారు. నెల్లూరు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డిని కావలి బిజెపి నేతలు కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు కొత్తగా ప్రతి శనివారం బస్సు ఏర్పాటుచేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కావలి బిజెపి పట్టణశాఖ విన్నపాన్ని మన్నించిన నెల్లూరు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ బస్సును ఏర్పాటుచేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ప్రతి శనివారం కొండబిట్రగుంట బిలకూటక్షేత్రంకు బస్సునడపడంకోసం కృషచేసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి, రీజనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కావలి ఆర్టీసినుంచి ప్రతి శనివారం కొండ బిట్రగుంటకు ప్రత్యేకబస్సు ఏర్పాటుచేయడం జరిగిందని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన



**నెల్లూరు అర్బన్,డిసెంబర్ 23,ప్రభాతవార్త** ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలనివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌నిబంధనలు పాటించడం, వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల, అతివేగంగా ప్రయాణించడం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా వీడియో రూపంలో ప్రదర్శించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన పలువురు అర్జీదారులు ఈ వీడియోను వీక్షించారు. నెల్లూరు నగర ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## బస్టాండ్‌ని పరిశీలించిన సురేష్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మకూరు బస్టాండ్‌లోని సోమవారం నెల్లూరు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. 200 పైగా బస్సులు వివిద ప్రాంతాలకి, వివిధ జిల్లాలకు ప్రయాణిస్తుంటాయని, ప్రజలు కూర్చోవడానికి తగిన కుర్చీలు లేవని నాశిరకంగా ఉన్నాయని, ఎమ్మార్పీ రేట్లకే అమ్ముతున్నారా లేదా అనే విషయాన్ని వ్యాపారస్తులు దగ్గరే అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఇంకొంచెం మెరుగుపడాల్సిన అవసరం ఉందని టాయిలెట్స్ కానీ, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించాలని ఇంతకుముందు ఎస్పీని కోరానన్నారు. మారుమూల ప్రాంతాలకు కూడా మరిన్ని బస్సులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శివకేశవ్, సునీల్ సుబ్బరాజు, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, ముని, చైతు, బండారు సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యాసంస్థల్లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** సోమవారం నగరంలోని స్దానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్స్‌రత్నం పాఠశాలలో జాతీయ రైతుదినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. దుక్కి దున్నటం దగ్గర నుండి పంట వేయటం, కోతలు కోయటం వంటి అన్నీ పనులగురించి విద్యార్థులు రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల వేషదారణల్లో కొందరు విద్యార్థులు పొల్లాలోకి వెల్లి నారు నాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్దల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్,వాసంతి కిషోర్‌లు మాట్లాడుతు ఆహారానికి మూలాధారమైన రైతుల శ్రమను నేటి యువతరానికి తెలియజేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. తమ విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో రైతులను గౌరవించుకోవటం సంతోషంగా ఉందన్నారు. అంతరం విద్యార్థులు రైతులను శాలువాలు కప్పి, పండు, పుష్పాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్దల జిఎం రామ్మూర్తి నాయుడు, జూనియర్ మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, ప్రపూర్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలే స్థితిలో ఉన్న ఇళ్లను పరిశీలించండి



**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త** : కోవూరు మండలం పాటూరు గ్రామంలోని గిరిజన కాలనీలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఇంటి స్లాబ్ కూలి భారీ ప్రమాదం తప్పిన పరిస్థితిపై సోమవారం కూలిన స్లాబు.. తృటిలో తప్పిన భారీ ప్రమాదం అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి సోమవారం తహసీల్దార్ నిర్మలానందబాబా స్పందించారు. ఈ మేరకు ఆయన గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్యను పిలిపించి మండలంలో ఏయే ప్రాంతాల్లో ఇటువంటి కూలే పరిస్థితిలో ఇళ్లు ఉన్నాయనే పరిశీలించాలని ఏఈకి సూచించారు.

## రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు



**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు జాతి గర్వించదగ్గ వమా రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు అని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. సోమవారం నగరంలోని బాలాజీ నగర్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ ప్రధాని పీఠాన్ని అధిష్టించిన తెలుగు వాడుగా పీవీ చరిత్ర సృష్టించారని, మైనార్టీ ప్రభుత్వాన్ని 5 సంవత్సరాలు ఒడుదుడుకులు లేకుండా పాలించడమే కాకుండా సంస్కరణలతో దేశానికి దశ దిశా నిర్ధేశించిన మహా రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అటువంటి పీవీని కాంగ్రెస్ పార్టీ విస్మరించడం సిగ్గుచేటని, చివరకు పీవీ పార్ధివ దేహాన్ని కూడా సరిగ్గా దహన సంస్కారాలు చేయకుండా అవమానించారని దుయ్యబట్టారు. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీతో విభేధాలున్నప్పటికి తెలుగు వాడు ప్రధానిగా పోటీ చేస్తుంటే మన అభ్యర్ధిని పోటీకే పెట్టగూడదు అని నంద్యాలలో పీవీ పై తెలుగుదేశం పార్టీ అభ్యర్ధిని పోటీకి పెట్టని విషయాన్ని ఈ సందర్భంగా కోటంరెడ్డి గుర్తు చేశారు. అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని పీవీని కోటంరెడ్డి కొనియాడారు. ప్రధానిగా పని చేసిన పీవీ తనపై పెట్టిన కేసులలో లాయర్లకు ఫీజులు చెల్లించడానికి వంగరలోని తన ఇంటిని అమ్మేశారంటే వారి నిజాయితీకి ఇదే నిదర్శనం అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడ్లడిన వాసుదేవరావు, కామేశ్వర ప్రసాద్, సీవీఎల్ నరసింహం, పద్య సాంస్వత పరిషత్ సభ్యులు పోలవరపు నరసింహారావు, దుర్గా ప్రసాద్, ఆకుల హనుమంతరావు, తానే మస్తాన్, అంచురు శ్రీనివాసులు, పెంచల్ చౌదరి, సుభాన్ భాషా, భార్గవ రాం, యలమందరెడ్డి, జీవీ రెడ్డి, గోపాల్‌నాయుడు, మౌళి, శ్రీనివాసరావు,అమరా మోహన్‌రావు, ఎంపీ ఆంజనేయులు, సుగుణమ్మ, గౌషియా, స్థానిక నేతలు, ప్రజలు, పీవీ అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## బకాయిల వసూళ్లపై దృష్టి సారించండి

**నెల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ విజయన్ ఆదేశించారు. సోమవారం నగరంలోని కోటమిట్టలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీదర్, సీనియర్ అకౌర్స్ ఆఫీసర్ పి.మురళీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ 33కేవీ లైన్లు రెగ్యులర్‌గా పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని దాని వల్ల మనకు లోపాలు తెలుస్తాయని వెంటనే లోపాలను సవరించి వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్‌ను అందించవచ్చని తెలిపారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్స్ తగ్గించాలని దీని వల్ల సంస్థ నష్ట పోతుందని ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్నదని తెలిపారు.అలాగే సంస్థకు రావాల్సిన రెవెన్యూ బకాయిలను వెంటనేవసూళ్ల చేయాలని తెలిపారు. ఎలక్ట్రిసిటి రెవెన్యూ కార్యాలయంలో కరెంటు బిల్లులు చెల్లించడానికి వచ్చే వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ గురించి తెలియజేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముప్తి బిజిలీ యోజన పథకాన్ని ఎస్సీ,ఎస్టీ వినియోగదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సూర్యఘర్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు తెలియజేయాలని అధికారులను కోరారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్‌ను బయట బిగించుకోవాల్సిందిగా కోరారు. బిల్లింగ్ స్కానింగ్ చేసి మీకు బిల్లు ఇచ్చినచో ఖచ్చితమైన రీడింగ్ జరిగి మీరు కాల్చుకున్న యూనిట్స్‌కే బిల్లు ఇవ్వడం జరుగుతుంది. కావున మీ ఇంటి లోపల కానీ, షాప్‌లో కాని మీటర్ ఉన్నయెడల మీటర్ రీడర్‌కు రీడింగ్ తీయడం కష్టంగా ఉంటుంది. కావున మీకు ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లు ఇవ్వలేడు. కావున ప్రతి ఒక్కరు మీటర్‌ను బయట బిగించుకోవాల్సిందిగా తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ బిలులను మీరే స్వయంగా రెవెన్యూ కార్యాలయంలో కానీ డిజిటల్ పేమెంట్ ద్వారా కానీ చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు టౌన్ డిప్యూటీ ఇంజనీర్లు అశోక్, సునీల్, కిరణ్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ బొబ్బిలి సురేఖ, ఆశాలత, అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీ నారాయణ, మునిశేఖర్, విజయ్, గోపాల కృష్ణ, విజయ్ కుమార్, లక్ష్మీ, దామోదర్, సతీష్, నస్రుళ్ల, రమణ, కృష్ణవేణి, ఆచారి, సూర్యగాంధీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంటరోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని తుమ్మలపెంటరోడ్డు పనులను సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. రోడ్డుపనుల నాణ్యతలో రాజీపడవద్దని కాంట్రాక్టర్లను, అధికారులను కోరారు. తుమ్మలపెంటరోడ్డు పనులను వేగవంతంచేయాలని ఎమ్మెల్యే దగుమాటి ఆదేశంచారు. ఎమ్మెల్యే దగుమాటివెంట టిడిపి కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, వైశ్యకార్పొరేషన్ డైరక్టర్ తటవర్తివాసు, టిడిపి కావలిరూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, కిరణ్‌రెడ్డి, తుమ్మల కోటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకోసం స్పందన : ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి డిసెంబర్ 23ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల దినమైన"స్పందన" కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని మున్సిఫల్ ఛైర్‌పర్సన్ మోర్లసుప్రజా కోరారు. సోమవారంమున్సిఫల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి హాజరైన ఆమె ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు . ప్రజలు ఇచ్చిన అర్జీలు మున్సిపల్ పరిధి పరిష్కారం కాకపోతే కోవూరుశాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డిదృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని ఆమెతెలిపారు." స్పందన "కార్యక్రమాన్ని నగర పాలక పంచాయితీలోని ప్రజలం దరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రాజ్యసభ సభ్యులకు ఘన సన్మానం



**కోవూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త** : నూతనంగా రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎంపికైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఆర్. క్రిష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారి నుంచి పలు విషయాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, గిలక నరేంద్ర యాదవ్, తదితరులు ఉన్నారు.

## జెనెక్స్‌లో ప్రాంగణ ఎంపికలు



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్దానిక పార్దసారధి నగర్ లోని జెనెక్స్ బి పాఠశాలలో సోమవారం చెన్నైకి చెందిన అక్వలైటెన్నాలజీ ప్రయివేట్ లిమిటెడ్ సంస్ద జెనెక్స్ విద్యార్థులకు ఉద్యోగాల కోసం ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్దల చైర్మన్ వెంగళ్‌రెడ్డి, డైరెక్టర్ కొం డలరావులు మాట్లాడుతు తమ విద్యాసంస్దల్లో బికాం,బిబిఏ, ఎంబిఏ ల్లో 80శాతం కు పైగా మార్కులు సాధించిన 87 మంది విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొనగా వివిధ ఎంపికల అనంతరం 15మంది విద్యార్థులు ఉగ్యోగాలకు ఎంపికైయ్యారన్నారు. తమ విద్యార్థులు ఉద్యోగాలు పొందటం సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉతీర్ణులు అవ్వటమే కాకుండా ఉద్యోగ వంతులుగా అవ్వాలనేద తమ ధ్యేయమన్నారు. అందుకోసం అనేక ఎన్ఎంసి కంపెనీలతో చర్చించి క్యాంపస్ డ్రైవ్స్‌ను క్రమం తప్పకుండా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగ ఎంపికలను తమకు సహక రించిన సంస్ద ప్రతినిధులను ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ భవి ష్యత్ ఇవ్వటం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న వారిమిఅవుతున్నామన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. కంపెనీ ప్రతినిధులు హెచ్‌బిపి శ్రీలేఖ, హెచ్‌ఆర్ జయప్రద, పిజీ ప్రిన్సిపాల్ తేజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు

### నెల్లూరు ఆర్డీఓ అనూషా



**రాపూరు,డిసెంబరు23ప్రభాతవార్త** ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధి కారి అనూషా హెచ్చరించారు. సోమవారం ఆమె రాపూరు మండలంలోని గిలక పాడు రెవెన్యూ గ్రామ పరిధిలోని పిన్నేరు వాగు ఆక్రమిత భూములను పరిశీలిం చారు.అనంతరం రాపూరు రెవెన్యూ కార్యలయంలో రికార్డులను పరిశీలిం చారు.గ్రీ వెన్స్‌లో ఆమె ప్రజల నుండి సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించారు. ఆమె మాట్లా డుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిన్నేరు వాగు ఆక్రమణలను పరిశీలించినట్లు తెలి పా రు. వాగు ఆక్రమణపై ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు వాగులు, కాలువలు ఆక్రమణలకు తావులేదన్నారు. దీంతో పాటు ఈ గ్రామ పరిధిలో సుమారు 120 మంది రైతులు తాము భూములు వాగు ఆక్రమణల వల్ల అనేక ఇబ్బందులు పడుతు న్నామని చెప్పారన్నారు. అన్నింటిని సర్వే చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. రాపూరు మండలంలో అనేక భూ సమస్యలు వున్నాయన్నారు. రా పూరులో రీ సర్వే జరగనందున భూములు కొంత మేర ఆక్రమణలకు గురైనట్లు చెప్పారు. త్వరలో రీ సర్వేలో ఎవరి భూములు ఎవరుఆక్రమించుకున్నారన్న విషయాలు వెల్లడి అవుతాయన్నారు. తన దృష్టికి వచ్చినసమస్యలను వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈమె వెంటడిప్యూటీ తహశిల్దార్ అశోక్, యంపీడీఓ భవాని తదితరులున్నారు. అనంతరం ఆమె మండలంలో నడికుడి..శ్రీకాళహస్తీ రైల్వే లైనుకు సంబందించిన భూములను పరిశీలించారు

## ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించిన జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రోడ్డు రవాణా సంస్ద (ఆర్టీసీ) డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవ కరపత్రాలను సోమవారం స్దానిక ఆర్టీసీప్రధాన బస్టాండులో ఆ సంస్ద జోనల ఛైర్మన్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ సంస్ద సరుకురవాణాలో మరో ముందడుగు వేసింది, వినియోగదారులకు నేరుగా ఇంటి వద్దకే వారి పార్శిల్స్‌ను అందించే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అత్యల్ప రుసుములతో పారి శ్ల్స్‌ను డెలివరీ చేయటం జరుగుతుందన్నా రు. అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. సంస్ద అభివృద్ధి కోసం అందరూ కష్టపడి పనిచేయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు 1 డిపో డిఎం మురళీకృష్ణ, సిబ్బంది శ్రీధర్,ఏటిఎం కమర్షియల పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేకి అధికారులు డుమ్మా

**కలిగిరి, డిశెంబర్23, ప్రభాతవార్త;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకరంగా చేపట్టిన గ్రీవెన్స్‌ఢేను కొందరు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. ప్రతిసోమవారం జరిగే గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి మండలంలోని అన్నిడిపార్ట్‌మెంట్లకు సంభందించిన అధికారులు విధిగా హాజరుకావాలని ప్రభుత్వం చెబుతున్నా అధికారులు ప్రకటనల మీద ప్రకటనలు ఇస్తున్నా కొందరు అధికారులు ఇవేమీ పట్టనట్లు పెడ చెవినపెడుతున్నారు. ఇది తెలియన ప్రజలు అధికారుల ప్రకటనలు నమ్మి కార్యాలయాలకు వచ్చి అధికారులు లేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నారు.సోమవారం జరిగిన గ్రీ వెన్స్‌డే కార్యక్రమానికి మండల తాసిల్దారు, ఆర్ఐ,యండిఓ, ఉపాది హామీ,పొదుపు, అంగన్‌వాడీ అధికారులు మాత్రమే మాత్రమే పాల్గొన్నారు.

## కావలి డీఎస్పీ శ్రీధర్‌ను సత్కరించిన మాలేపాటి రవీంద్రనాయుడు



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త** కావలి డీఎస్పీ పి.శ్రీధర్‌ను మాజీ ఇరిగేష న్‌బోర్డ్ డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు సోమవారం కావలిలోని డీఎస్పీ కా ర్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డీఎస్పీని దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. మాలే పాటివెంట దగదర్తి మండల టిడిపి పార్టీ నా యకులు కంచర్ల కృష్ణ, వడ్డే రమేష్, హరిలు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో గణితదినోత్సవ వేడుకలు



**కావలి, డిసెంబర్23 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని నారాయణ పాఠశాలలో సోమవారం గణితదినోత్సవ వేడుకలు నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ప్రతి విద్యార్థి రామానుజన్ అంతటి గొప్పశాస్త్రవేత్త కావాలని వక్తలు పిలుపునిచ్చారు. నారాయణ పాఠశాల ఏజియం భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ రాజేష్, ఏఓ నరసింహంలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను సత్కరించిన జెట్టి రాజగోపాల్‌రెడ్డి





**కోవూరు, డిసెంబరు 23 ప్రభాత వార్త:** పెన్నా డెల్టా ఛైర్మన్‌గా ఎన్ని కైన జెట్టి రాజగోపాల్‌రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,కావలి ఎమ్మెల్యేకావ్య క్రిష్ణారెడ్డిలను మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగావారిని శాలువాతో సత్కరించి బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలపై అవగాహన ఉన్న రాజగోపాల్‌రెడ్డిని పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆయనను అభినందించారు. పెన్నా డెల్టా పరిధిలోని సాగు కాలువల ఆధునీకరణకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రధానంగ ఆయకట్టు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయకట్టు పరిధి. లోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోదూరు కమ లాకర్‌రెడ్డి, యువ నాయకుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయిల్లో ప్రత్యేక ఆడిట్ టీమ్‌లు ఏర్పాటు



**నెల్లూరు అర్బన్, డిశంబర్ 23,ప్రభాతవార్త** రెవిన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీలపై రాష్ట్ర ప్రభుత్వం సునిశిత దృష్టి సారించి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక ఆడిట్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లుగా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు అపార్ ఐడి కార్డులు మంజూరు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో మనబడి మన భవిష్యత్తు అభివృద్ధి పనుల పూర్తి మొద్దకలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని, అక్కడికక్కడే పరిష్కరించే సమస్యను కూడా ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా సమస్య పరిష్కారం నాణ్యతతో కూడినదై ఉండాలన్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల గురించి ముందస్తు సమాచారం గ్రామీణ ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా కేంద్రం కు వచ్చే అర్జీదారులు రెవెన్యూ సదస్సులపై తమకు అవగాహన లేదని తెలియజేస్తే, సంబంధిత మండల అధికారులపై చర్యలుంటాయన్నారు. అదేవిధంగా పి ఎ సి యస్ లకు సంబంధించిన ఈకేవైసీ సచివాలయ సిబ్బంది ద్వారా త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా హౌసింగ్ లో స్టేజ్ కన్వర్షన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కంప్లీషన్ దశలో ఉన్న ఇళ్లపై శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు. జనవరి మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను ప్రారంభోత్సవం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా జిల్లాలో వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వివిధ లేఔట్లలో అప్రోచ్ రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు అపార ఐడి కార్డు మంజూరు పురోగతిని సమీక్షించారు. ఉపాధి హామీ పని దినాలు పెంచాలని, 70 వేల పనిదినాల లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకోవాలని, అలాగే నరేగా పనుల్లో ప్లాంటేషన్ ఫిట్టింగ్, ఫామ్ పాండ్స్ పూర్తి చేయుటకు మట్టి పనుల్లో లేబర్ కాంపొండ్ పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్వో ఉదయభాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , జడ్పీ సీఈవో విద్యా రమ , హౌసింగ్, ద్వామా పిడి లు వేణుగోపాల్ , గంగా భవాని, డీఈవో బాలాజీ రావు, డిసిఒ గురప్ప, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఇ లు వెంకట రమణ, విజయన్, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెయిరీ డెరెక్టర్లుగా హరికృష్ణారెడ్డి, బాబునాయుడులు ఎకగ్రీవ ఎంపిక



**నెల్లూరు,డిసెంబరు23 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్దానిక వెంకటేశ్వర పురం లోని విజయాడెయిరీ పాలకమండలిలో ఖాళీగా ఉన్న రెండు డైరెక్టర్ల పదవులకు అ భ్యర్దులు ఎకగ్రీవంగా ఎంపికైయ్యారు. సో మవారం డెయిరీ ఆవరణలో జనరల్‌బాడీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకమండలిలో ఖాళీగా ఉన్న డైరెక్టర్ల పదవులకు వరిగోండ సొసైటీ అధ్యక్షులు జలదంకి హరికృష్ణారెడ్డి, తిరు పలపూడి సొసైటీ అధ్యక్షులు తాళ్లూరు బాబునాయుడులను వారి వారి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు బలపరచటంతో డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన డైరెక్టర్లు మాట్లాడుతు తమపై నమ్మకంతో తమ గెలుపును ఏకగ్రీవం చేసిన ఎమ్మెల్యేలకు ధన్యవాదాలుతెలిపారు. పాడి రైతుల అభ్యున్నతికి కృషిచేస్తామన్నారు. డెయిరీ పాలక మండలి సభ్యులు, డైయిరీ ఎండీ పిసి . కృష్ణమోహన్ సిబ్బంది శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ




**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 23 ప్రభాతవార్త** ప్రజల ప్రాణాలు, భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో హెల్మెట్‌ధారణ పై నగరంలో సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జిల్లా యస్.పి. ఆదేశాలతో జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పోలీస్ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ఒక రక్షణ కవచంలాగా కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు. ప్రజల సంక్షేమం కోసమే పోలీసుల చర్యలని, ప్రజలు సహకరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరించడంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సంభవించే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవటం వలన ఎక్కువగా మరణాలకు గురి అవుతున్నాయని, హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలు, ధరించకపోవడం వలన జరిగే అనర్దాలు గురించి ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారుల నిర్లక్ష్యం వారి కుటుంబ సభ్యుల పాలిట శాపంగా పరిణమించకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాటాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠినంగా ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై ఈ చలానా ద్వారా జరిమానా విధించటం జరుగుతుందని తెలియచేశారు. అత్యవసర పరిస్తితి వచ్చినప్పుడు డయల్ 112ను సంప్రదించి,పోలీసుల సేవలను పొందాలని సూచించారు.ఈ ర్యాలీకార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసరావు,జి. శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఏవో చంద్రమోళి, నగర, ట్రాఫిక్ సీఐ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.